# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- ఆశీర్వాద సభతో నూతనోత్సాహం



లక్షెట్టిపేట : సీఎం కేసీఆర్ సభకు తరలుతున్న కొమ్ముగూడెం ప్రజలు, నాయకులు



దండేపల్లి నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

లక్షెట్టిపేట, నవంబర్ 24: మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆ రఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభకు శుక్ర వారం లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివెళ్లారు. లక్షెట్టిపేట మండలం నుంచి వివిధ వాహనాల్లో సుమారు 5 వేల మంది సభకు వెళ్లగా పట్టణం నుంచి సుమారు రెండు వేల మంది వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీదే గెలుపు తథ్యమని నినాదాలు చేస్తూ వాహనాల్లో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలు మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీ ఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, డీసీ ఎమ్మెస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, కార్యకర్తలు తరలివెళ్లారు.

**సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు..**

దండేపల్లి, నవంబర్ 24: మంచిర్యాలలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు.బస్సులు, ఆటోలు, ప్రత్యేక వాహనాల్లో కార్య కర్తలు, నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే జన్నారం మండలాభివృద్ధి

- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- గ్రామాల్లో ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



జన్నారం కలమడుగులో ప్రచారం చేస్తున్న నాయకులు



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఉట్నూర్ జడ్పీటీసీ చారులత

జన్నారం, నవంబర్ 24 : బీఆర్ఎస్ తోనే జన్నారం మండలం మరింత అభివృద్ధి చెందుతుందని, సీఎం కేసీ ఆర్‌కు మద్దతుగా ఖానాపూర్ నియో జకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు పిలుపుని చ్చారు. జన్నారం మండలంలోని జన్నారం, కలమడుగు, చింతగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచా రాన్ని నాయకులు జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు రియా జొద్దీన్ కేప నర్సింహులు, యాదగిరి కార్తిక్‌రావు, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామా ల్లోని పలు కాలనీల్లో ర్యాలీలు తీస్తూ కారుగుర్తుకు ఓటువే యాలని నినాదాలు చేస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీ పత్రాలను అందజేశారు. గతంలో కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటుగా సంక్షేమపథకాలను, మళ్లీ ప్రభుత్వం ఏర్పాటిన తరు వాత ఇచ్చే రూ 400 వందలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డున్న ప్రతి కుటుంబంలో మహిళలకు రూ.3 వేలు ఇస్తా మని వివరించారు.ప్రతి ఓటరూ మంచిగా ఆలోచించి కారు గుర్తుకు ఓట్లువేసి భారీ మెజార్టీతో భూక్యా జాన్సన్‌నాయ క్‌ను గెలిపించి మళ్లీ మూడో సారి సీఎంగా కేసీఆర్‌ను చేయా లని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు అనెం కాంతమణి, రవి, స్వదేశీరావు, సింగిల్‌విండో చైర్మన్ నాసాని రాజన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

జన్నారం, నవంబర్ 24 : మండలంలోని ధర్మారం గ్రామం లోని తండాలో ఉట్నూర్ జడ్పీటీసీ చారులత సమక్షంలో అల్లం లచ్చన్నతో పాటుగా మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చారులత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఖానాపూర్ నియోజక వర్గాన్ని ఐటీ శాఖ మంత్రి తారక రామారావు దత్తత తీసుకు న్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా వంతుడైన జాన్సన్‌నాయక్‌ను గెలిపిస్తే ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు మెరుగుపడుతాయని తెలిపారు. జాన్సన్‌నా యక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ తారకరామారావుకు బహుమతిగా పంపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెట్‌పెల్లి సత్యం, గంగన్న, వోలాల నర్సాగౌడ్, అల్లం రవి, తండాకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 30న పోలింగ్ డే సందర్భంగా సెలవు

నస్పూర్, నవంబర్ 24 : ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 30న జిల్లాలోని ప్రభుత్వ కార్యాల యాలు, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు జరగనున్న చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవ ర్గాల పరిధిలోని కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ నెల 30న సెల వుదినంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలు, కళాశాలలు, విద్యాసంస్థలకు ఈ నెల 29, 30 తేదీల్లో సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## ఎన్నికల సిబ్బందికి ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

నస్పూర్, నవంబర్ 24 : ఎన్నికల సిబ్బంది కోసం ఫెసిలిటేషన్ సెంట ర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది జిల్లాలోని ఏ నియోజకవర్గంలో ఉన్నా తమ సమీప రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంట ర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని , ఇతర జిల్లాలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మంచి ర్యాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈ నెల 29లోగా ఓటు హక్కును వినియోగిం చుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా తులసీ కల్యాణం



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

దండేపల్లి, నవంబర్24:దండేపల్లి మండలంలోని గూడెం రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొన్నది. ముందుగా గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించారు.గుట్టపై ఉన్న సత్యదేవుడిని దర్శించుకున్నారు.పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు.దంపతులు సామూహిక సత్యనారాయ ణస్వామి వ్రతాలు నోముకున్నారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద సన్నిధి ద్వారం వద్ద, రావిచెట్టు వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగిం చారు.సాయంత్రం తులసీ కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

లక్షెట్టిపేట, నవంబర్ 24: లక్షెట్టిపేట పట్టణంలోని బీట్ బజార్‌లో జరి గిన రోడ్డు ప్రమాదంలో దాసరి రాకేశ్(23) మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..రాకేశ్ గురువారం లక్షెట్టిపేట పట్టణంలోని మహాలక్ష్మి వాడలో తన అక్క ఇంట్లో జరిగిన శుభకార్యక్రమంలో పాల్గొని అదే రోజు సాయంత్రం బంధువుల బైక్ తీసుకుని సుశాంత్, శాంతికుమార్ ఇద్దరు యువకు లను ఎక్కించుని ఊత్కూర్ చౌరస్తా వైపు వెళ్లాడు. కారును ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి మరోకారును వెనుకాల నుంచి ఢీకొట్టారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గాయపడ్డ క్షతగాత్రులను మంచిర్యాల దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ రాకేశ్ మృతి చెందాడు. మృతుడికి ఇంకా పెండ్లి కాలేదు, తన తండ్రి దాసరి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నాడు.

## క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మంచిర్యాల అర్బన్, నవంబర్ 24 : ఆదిలాబాద్‌లో ఈ నెల 21, 22 తేదీల్లో జరిగిన డిస్ట్రిక్ట్ లెవల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌లో మంచిర్యాల వివేకానంద పాలిటెక్నిక్ విద్యార్థులు పలు విభాగాల్లో సత్తా చాటారు. బాలికల విభాగం చెస్‌లో ఎం గాయత్రి ద్వితీయ స్థానం, వాలీబాల్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలుర విభాగం ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, హై జంప్‌లో ఏ సాయి కిరణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. 400 మీటర్ల పరుగు పందెంలో రిషీ శ్రీవాస్తవ్ ద్వితీయ, కబడ్డీలో కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇందులో ఎం గాయత్రి, ఏ సాయి కిరణ్, రిషీ శ్రీవాస్తవ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పాల్ వీ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను శుక్ర వారం కళాశాల ఆవరణలో యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.

## జిల్లా స్థాయి పరుగుపందెంలో ప్రతిభ

లక్షెట్టిపేట, నవంబర్ 24: లక్షెట్టిపేట పట్టణంలోని ట్రినిటి పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని రితిక జిల్లా స్థాయి పరుగుపందెంలో అత్యున్నతమైన ప్రతిభ కనబర్చింది. రెండు రోజుల క్రితం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో రితిక 200మీటర్ల పరుగుపం దెంలో ద్వితీయ స్థానంలో నిలిచి మెడల్ సంపాదించి జోనల్ స్థాయిలో నిర్వహించే క్రీడలకు ఎంపికైంది. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్, పీఈటీ మహేశ్‌తో పాటు పాఠశాల డైరెక్టర్లు డాన్ డోమినిక్, ప్రిన్సిపాల్ బ్రో రాహుల్, సిబ్బంది అభినందించారు.

## అండర్ ట్రైల్ ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి



అండర్ ట్రైల్ ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి అర్పితా మారం రెడ్డి

లక్షెట్టిపేట, నవంబర్ 24: అండర్ ట్రైల్ ఖైదీలు సత్ప్ర ప్రవర్తన కలిగి ఉండాలని లక్షెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి సూచించారు. లక్షెట్టిపేట పట్ట ణంలోని సబ్ జైలులో శుక్రవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా జడ్జి మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేసి జీవితాలను వృథా చేసుకో వద్దన్నారు. సమస్యలుంటే న్యాయస్థా నాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోవద్దన్నారు. పలు చట్టాలు, నేరాలు, శిక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసాదుల్లా షరీఫ్, జైల్ సూపరింటెండెంట్ స్వామితో పాటు న్యాయ వాదులు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో పోలీసుల కవాతు



కవాతులో పాల్గొన్న పోలీసులు

లక్షెట్టిపేట, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కవాతులో సీఐ కృష్ణ, సీఆర్‌పీఎఫ్ సీఐలు ఉపారాణి, విమల చక్రవర్తి, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం ఎస్సైలు లక్ష్మణ్, ప్రసాద్, సతీశ్, రామయ్యతో పాటు పోలీసు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

లక్షెట్టిపేట, నవంబర్ 24: పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డేను స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళా శాల చైర్మన్ రమేశ్ చంద్‌జైన్, డైరెక్టర్లు చక్రపాణి, అభినయ్, వెంకటేశ్ తోపాటు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.